
# ప్రజ్ఞాఫలం

## బీనాదేవి



స్వామి ఎంత మనోహరంగా ఉన్నాడు!

అందుకేనేమో భక్తితో పాటు, అంతమంది గోపికలు....

అప్రయత్నంగా తన ఎర్రటి పెదవుల మీదకు తేలిన చిరునవ్వుని పంటితో పట్టుకుంది విశాలాక్షి.

ఆమెస నలభై వెళ్ళేయి. చిన్నప్పటి నుంచీ ఆమెకు భక్తి ఎక్కువ. తనని నమ్ముకున్న వాళ్ళెవరినీ భగవంతుడు ఐహికంగా ఇబ్బందిపెట్టడు. ఒకవేళ పెట్టినా తప్పు భక్తుడిదేకాని భగవంతుడిది కాదు. క్రిందటి జన్మలో ఎవరు ఏం చేశారో? మనం చేసింది ఫలిస్తే అంతా మన ప్రజ్ఞే అనుకుంటాం తప్పితే దేముడి తప్పు అంటాం. ఇంతకూ చేసేది ఎవరు? చేయించేది ఎవరు? ఈ జ్ఞానంలేకే మనుషులు తమ బతుకులు నరకప్రాయం చేసుకుంటారు. కష్టాలు పెట్టేదే భగవంతుడనుకుంటారు గాని, అనుభవించేది కూడా మనలోఉన్న ఆ మహానుభావుడేనని తను పెట్టిన కష్టాలు అనుభవించేది కూడా అతనే అని ఎందుకు గ్రహించరు?

ఆమె మాత్రం భగవంతుడ్ని అతి చిన్నప్పటి నుంచి నమ్మింది. గుడ్డిగా నమ్మింది. "దీనిది మూఢభక్తి" అనేది పక్కింటి రాముడు చిన్నప్పుడు.

నిజమే. తనది మూఢభక్తే ఆ మూఢభక్తికే ఆ దయామయుడు అనుగ్రహించి..


అప్పుడు.. యింకో నెలకో, రెణ్ణెల్లకో, ..పెద్దదౌతుందనగా.. ఎస్సెల్సీ appear అయిన తన బావ (సన్నగా, నాజూగ్గా ఎంతందంగా ఉండేవాడు) తనింటికి వచ్చేడు. అతనలా రావడం కొత్తేమీకాదు. సంవత్సరానికో, ఆర్నెల్లకో వస్తూనే ఉంటాడు. కాని ఆ మారు మాత్రం.

అతను నవ్వితే దోసెడు మువ్వలు ఘల్లున నేలని పడినట్టుండేది. నుదుటి మీదకు జారిన అతని రింగుల జుట్టులోకి తనవేళ్ళు పోనిచ్చి అతని నల్లటి జుత్తులో తన వేళ్ళెంత తెల్లగా కనిపిస్తాయో అతన్ని గుండెకి అదుముకొని కొరికెయ్యాలనిపించే అతని బుగ్గలు....

ఆవేళకి సంక్రాంతి మూడురోజులుంది. తను కళ్ళు మూసుకొని తలంటు పోసుకుంటోంది. వేపచెట్టు పక్కనున్న తడకల బాత్‌రూంలో, చెంబుడు నీళ్ళు నెత్తిన పోసుకొని కళ్ళు విప్పేసరికి - సరదాకి గడ్డివాము ఎక్కినట్టు ఎక్కిన తన పట్నం బావ తనకేదీ తెలీదన్నట్లు, వాము మీంచి కిందికి జారుతూ కనిపించినప్పుడు - సిగుతో ముడుచుకుపోయి, కుంచించుకుపోయి అలాగే భూమిలోకి కూరుకుపోవాలనిపించినా - వెంటనే - తన గుండెలో కదిలిన లేత అలలూ - వినిపించిన వింత సంగీతం. నెమలి కాళ్ళ మువ్వల రవళి....

ఆ సాయంత్రం....

గుళ్ళో గంటల చప్పుడు పూర్తిగా కరిగిపోకముందే- గర్భగుడిలో ఉన్న ఒక్క దీపం చీలుస్తున్న చీకటిలోంచి స్వామిని తను చూస్తూండగా- ఆచారిగారు "అప్పుడే ఏం తొందరే" అని ప్రేమనే కొంటెతనంగా మార్చుకొని అన్నప్పుడు,




ఒక వ్యక్తి రెండవ వ్యక్తితో ఒక వ్యక్తిని చూపిస్తూ —

మొదటివ్యక్తి : ఏంటండీ ఆపోయే ఆయన రోడ్డు మెలికలుగా లేకపోయినా అలా మెలి త్రిప్పుతూ సైకిల్ తొక్కుతున్నాడేంటీ?

రెండవ వ్యక్తి : అబ్బే ఆయన మొన్నటి దాకా తిరుమల బస్సు డ్రైవర్. అంతే. ఏదో అలవాటులో పొరపాటు.

—వై. వి. జి. తిలక్, గుంటూరు

★



ఆలస్యంగా ఆఫీసుకు వచ్చిన 'స్టెనో'ను చూచి అధికారి అగ్గిలాగయ్యాడు.

"ఇదిగో మిస్! ఏమిటిదీ_ఇప్పుడే అడవిలో నుండి వచ్చిన మృగంలా—"

ఆ భీత మృగేక్షణ క్షణం తెల్లబోయి ఈ విధంగా అన్నది.

"లేదు బాస్, ఇప్పుడే అడవిలోకి ప్రవేశించాను."

—బద్దిగం పాండురంగారెడ్డి, విశ్వనాథపురం

★

టీచరు : రామూ! A. B. C; D లు మొత్తం ఇంగ్లీషు అక్షరాలు ఎన్ని?

రాము : నాలుగు సార్.

—యం. జనార్దన్ రెడ్డి, వరంగల్లు

★

ఒక పిచ్చాసుపత్రికి క్రొత్తగా ఒక కుర్ర డాక్టరుగారు వచ్చారు.

రోగి : మీరంటే మాకంతా భలే యిష్టం డాక్టరుగారూ.

డాక్టర్ : (సంబరంగా) ఏం? అలాగా?

రోగి : అసలు మీరు మాలాగే ఉంటారు.

★

రామాంజనేయులు మహా గొప్ప ప్రేమికుడు "కమలా! నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నువ్వు కాదంటే మరణమే నాకు శరణ్యం."

కమల కాదు పొమ్మంది.

రామాంజనేయులు చనిపోయాడు. యాభై ఏళ్ళ తర్వాత.

★

గడ్డం పెంచుతున్నావా గురూ?

"లేదు గురూ! అదే పెరుగుతుంది".

—యం. విద్యాసాగర్ కర్నూలు

★

భార్య భర్తతో : "ఏమండీ రాత్రి నిద్దట్లో మీరు అలా పరుగెడుతున్నారేమండీ?

భర్త : రాత్రిళ్ళు కలల్లో కూడా నువ్వు "నాకు పండక్కి పట్టు చీర కొంటారా? కొనరా?" అని వేధించుకు తినేస్తుంటే ఏమి చేయమంటావు మరి.

—టి. వీరరాఘవరెడ్డి, వెదురునగరం

★

జడ్జి : ఇన్నిసార్లు ఈ కోర్టు ఎక్కడానికి నీకు సిగ్గనిపించడంలా?

ముద్దాయి : చిత్తం. రోజూ ఎక్కే మీకే లేనప్పుడు. అప్పుడప్పుడు వచ్చే నాకెందుకండీ

—సి హెచ్. రాజ్యలక్ష్మి శివరామ్, గుడివాడ

★

పూజారి : (పూజ ప్రారంభించుటకు ముందు) అమ్మా పేరు చెప్పు.

ఆమె : లలితా సహస్రనామం.

పూజారి : మంత్రం కాదమ్మా నేనడిగేది నీపేరు చెప్పు

ఆమె : అదేనండి. నాపేరు లలిత మా వారి పేరు సహస్రనామం.

—సూరం సత్యనారాయణ, కలువాయ

★

స్వామి తనని చూసి చిరునవ్వు నవ్వలేదా?

ఏ ప్రమాణం చెయ్యమన్నా చేస్తుంది తను. స్వామి నవ్వు తను స్పష్టంగా చూసింది. ఇప్పటికీ ఆ నవ్వు యింకా తన కళ్ళలో కదుల్తూనే ఉంది. ఈ కలికాలంలో ఎంత భక్తివుంటే మాత్రం భగవంతుడు అంతకంటె సాక్షాత్కరిస్తాడా?

అతను కనికరించడమే కనిపించడం.

అతను ఎంత కనికరించకపోతే— బోలెడు కట్నం ఇస్తానన్నా తన పెత్తల్లి కూతురు కమలని కాదన్ని, తననే చేసుకుంటానని రఘు అంటే బావ పట్టుబడతాడా?.

అతను ఎంత కనికరించకపోతే—

పువ్వుల్లో రాత్రి తన ఆనంద బాష్పాలు దాచుకుంటున్న సమయం — బావ తన మెళ్ళో తాళి కడతాడా? తాళికడితే మాత్రం. తొలి రాత్రి చూసినట్టే ఈ పాతికేళ్ళ తరవాత కూడా – పువ్వులు విడిన శబ్దానికే తను బెదిరిపోతుందేమో నన్నంత అపురూపంగా చూస్తాడా?

పెళ్ళైన ఆర్నెల్లకే రఘు మొదటి ఉద్యోగం ఇంటర్వ్యూకి వెళ్తున్నప్పుడు తను స్వామికి సాష్టాంగపడి "స్వామీ తండ్రి పోయినా తన్ను తండ్రిలా ఉన్న నిన్ను తప్ప ఎవ్వరినీ ఏమీ అడగలేదు– ఈ ఉద్యోగం..." ప్రార్థన పూర్తి చేస్తున్నప్పుడు ఆ దయామయుడు తన మెడలోవున్న దండలోని గులాబీ తన తల మీద దీవనతో వెయ్యలేదా? దీవన వృధా అయిందా? ఎందరో రికమెండేషను వాళ్ళుండగా. వాళ్ళకి కాకుండా తన రఘుకే ఆ ఉద్యోగం రాలేదా?

మొదటి జీతంతో ముత్యం ఉంగరం కొని తన సన్నని వేలుకి వెన్నెల్లో తొడుగుతున్నప్పుడు ముత్యం నీలి జీర తన కళ్ళచివర వెన్నెల వెదజల్లినప్పుడు– తను ఈ ముత్యంలాంటి.... అనుకున్న తొమ్మిది నెలలకే కోరుకున్న "అమ్మ"నే కనలేదా?

తనున్నానని ఇంతకంటె నిదర్శనం ఏం చూపిస్తాడు ఆ సర్వాంతర్యామి?

అయినా తన బతుకంతా ఆ స్వామి ముత్యాల ముగ్గులు పెట్టలేదు. రత్నాల కంబళ్ళు పరవలేదు. బిడ్డేళ్ళ పచ్చేవరకూ చేతుల్లోంచి దించకుండా, అతి ముద్దుగా పెంచిన తన పెద్ద కూతురు పద్మని, తెలియక తాగుబోతు మొగుడికి కట్టబెట్టిన పది నెలలకే అతని అరుపులూ కరుపులూ పడలేక- కిరసనాయిలు మంటలు పొగల్లో ఊపిరి సలపక- అదివరకే మనసు కాలినంత వళ్ళు కూడా కాలి బొగ్గయి బుగ్గయి

పోయిన్నాడు - తను అజ్ఞానంతో. మమకారపు పొరలవల్ల కలిగిన అంధకారంలో "ఏమిటి స్వామీ? ఈ అన్యాయం?" అని నిలదీసింది. కడుపుమంట చల్లారి ఆవేశం అంతం అయ్యేక కాని పద్మ "క్రిందటి జన్మలో ఏ పుచ్చిన పువ్వులు పూజ చేసిందో? ఏ కుళ్ళిన పళ్ళు నైవేద్యం పెట్టిందో?" అన్న వికాసం తనకు కలగ లేదు.

తనకి అతను ఎప్పుడూ ప్రత్యక్షం కాలేదు. అలాగని పూర్తిగా కనిపించడం మానెయ్యనూలేదు. తరచూ కలల్లో - ప్రపంచం అంతా నల్లమందు నీళ్ళు జల్లిన రాత్రిళ్ళు - వెండి కలల్లో గులాబీ ధూళిలో తన ప్రభువు తనకి కనిపిస్తూనే ఉన్నాడు. తను మేలుకొని వుండగా- తన చేపకళ్ళు పూర్తిగా తెరుచుకొని ఉన్నప్పుడు కాకపోయినా.... ఆఖరికి క్రీగంట అయినా........వెను దిరిగివున్న ఆ దయామయుడిని.... ఒక్కసారి.... ఒకేసారి.... దూరంగా అయినా....అస్పష్టంగా అయినా కనిపించవా బాబూ.

తనకి ఏమిటవుతున్నాది? ఏమైపోతున్నాది? ఏమిటి తనలో ఈ వింత మార్పు....తన శరీరం ఎండుటాకులా గాలిలా తేలిపోతున్నాది. కళ్ళు తెరిచింది.

తన ఇల్లుకాదు. తన గదికాదు.

ఎక్కడిదీ మంచిగంధపు జల్లు?

ఎక్కడిదీ జరీ భూమి?

ఎవరు ఊదుతున్నారు ఈ వేయి వేణువులు.

ఎక్కడివీ ఊదా మేఘాలు....

చీకటిపడకుండానే ఎక్కడ నుంచొచ్చాయి ఈ చక్కని చుక్కలు....

ఆ నీలికొండ అంచున ఏమిటా పన్నీరు ఏరు....

వర్షం లేనిదే ఏమిటిన్ని ఇంద్ర ధనుస్సులు....

నేలా నింగీ కాని ఏదో వింత దేశం.

పగలూ రాత్రీ కాని దివ్య సమయం.

ఎండా వెన్నెలా కాని చల్లని కాంతి.

దూరంగా నిత్య యవ్వనుల గుంపులో ఆ చివర ఉన్నామె అచ్చు తన అమ్మలాగే ఉంది.

"అమ్మా...."

ఇంట్లోంచి పిల్లలు పిలుస్తున్నారు....

దూరంగా వస్తున్న ఆ దంపతులు.... రాధాసమేత....

"అమ్మా" మళ్ళీ ఇంట్లోంచి పిలుపు.

....చిన్న రాముా చెప్పేడు తన ఆఫీసు


ఉచితం !! **ముత్యాల సరాలు** FREE !!

# ఇంద్ర ధనస్సు

"నేను నిన్ను వివాహం చేసుకోలేను" అని ఆ ఉంగరాన్ని విసిరి కొట్టింది ఒక చంచల హృదయురాలు. అలా ఊరుకున్నా బాగుండేది. అయితే ఇంకొకనిని చేపట్టింది. వెళ్ళితే వెళ్ళావుగాని నీకోసం ఖర్చు చేసిన ధనం నీ మెప్పు పొందుటకు వినియోగించిన సమయం నాకు తిరిగి సమర్పించిపో అని వాపోయాడు. ఆ ప్రియుడు ధనం ఇచ్చుకున్న సమయం ఎవ్వరూ తిరిగి ఇవ్వలేరు. జీవితం ఇంద్రధనస్సు లాంటిది. నిజంగా అక్కడ ఏమీలేదు. దాని వెనుక ఏదో స్వర్ణభాండముందని వాటిని వెంబడిస్తే మిగిలేది వేదన. నిరాశ. నిస్పృహ. వీటికొరకు వెచ్చించిన ధనం. సమయం ఎన్నటికి తిరిగి రావు. ఇటువంటి ప్రేమ కోసం జీవించినంతకాలం మనిషి దైవాన్ని గూర్చి ఆ దైవ ప్రేమ గూర్చి తలంచడు కాని ఎదుటివారి దృష్టిలో తనకు నయాపైస విలువ లేదని గుర్తించినప్పుడు ఈ అర్థంలేని ఆదర్శం కోసం వ్యర్థపుచ్చి ని జీవితంలోని వెలితితో నిలువునా కృంగిపోతాడు.

కలల్లో భుజించిన భోజనాలు. త్రాగిన జలము మానవులకు తృప్తిని చేకూర్చలేనట్లు దేహ సంతృప్తికోసం వేటాడిన ఆశలు మానవులకు తృప్తి పరచలేవు. పాపానికి బానిసలైనప్పుడు తీరని దాహముతో ఆరని ఆకలితో జీవితం ముగుస్తుంది. పాపములో ముందుకు సాగిన తరువాత దానిచేత బాగా కట్టబడిన తర్వాత వెనుకకు మళ్ళుట చాలా కష్టము. లోకంమీద ప్రేమతో పాపం అందించే ఆనందం అనుభవిస్తూ పాపనిద్రలో మునిగిన వారు తొందరగా మేల్కొనరు. లోకములోని సమస్త ఆనందము మానవులను తృప్తి పరచలేవు ఎందుకనగా మానవుడు ఈ లోక ఆనందమును అనుభవించుటకు సృష్టింపబడలేదు. దేవుని వలన సృష్టింపబడ్డాడు. కాబట్టి దేవునికి చెందినవాడు. అందుకే తనకు లోబడి జీవితాంతం వరకు దేవుని చిత్తానుసారముగ జీవించవలెనని ఆయన కోరుకుంటారు. అయితే పాపపు బానిసత్వముతో జీవించే ఈ మానవుడు పరిశుద్ధ దేవుని సన్నిధిలో ప్రత్యక్షమవుటకు భయపడి పారిపోయి దాగుకొంటున్నాడు. ఆ ప్రభు మిమ్ములను అసత్యమునుండి సత్యములోనికి చీకటినుండి వెలుగులోనికి నడిపించుచున్నాడు. నిత్య జీవమునకు నడిపించుచున్నాడు.

మీకు తిన్నగ నడచుటకు మార్గము కావాలా? జమ జీవితం నుండి జీవించుటకు జీవం కావాలా? అసత్యం నుండి తొలగిపోవుటకు సరియైన సత్యం కావాలా?

నేను మార్గమును జీవమును సత్యమునైయున్నాను. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు అని ఏసుప్రభువు సెలవిచ్చాడు. ఆయనే లోకమునకు వెలుగై వచ్చినవాడు. ఆయనయందు చీకటి ఎంతమాత్రమునులేదు. మరి ఆ ప్రభువును గూర్చి తెలుసుకొన్నారా?

—చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలంటే. ఒక పోస్టు కార్డు మీద మీ అడ్రసు స్పష్టంగా వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము. **Hope**

ఎస్. జాన్ డేవిడ్.
నిరీక్షణ,
పోస్టుబాక్సు నెం.: 12,
చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా(A. P.)
**A. M. G.**

**Gospel Message inserted by Mr. S. John David for A. M. G. Through Hope Advertising.**

చీఫ్ ఇంజనీరు యినస్పెక్ట్ చేస్తాడనీ, వేగం వంట చెయ్యమనీ

నిన్ననే చెప్పింది చిన్న కూతురు కమల — తన Play back singer జీవితంలో ఒక కొత్త మలుపు వచ్చిందనీ తనని ఎవరో సపోర్టింగ్ రోల్‌కి బుక్ చేసేననీ- యీ వేళ మొదటి షూటింగనీ. పిచ్చిది పాటే దాని ప్రాణం — రాగాలే దాని బతుకు రంగులు....ఇంట్లో అందరూ నిరుత్సాహపరచినా తనే మ్యూజిక్ స్కూల్లో చేరి...తన పూజాఫలం కాక పోతే హైస్కూలు మ్యూజిక్ కాంపిటీషన్లో ఫస్టు వస్తే మాత్రం అంతా Playback singers అవుతారా?

నిన్ననే చెప్పేడు ఆఖరివాడు సుబ్రమణ్యం- చదువులోనే కాకుండా స్పోర్ట్సులో కూడా తనే ఫస్ట్‌అనీ -రేపే తనని ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌కు ఏదో ఊరు తీసుకు వెళ్తారనీ.

కాని యివేకివ్వక దర్శనం యిస్తున్న తన ప్రభువు దర్శనం పూర్తి కాకుండానే ఎలా వెళ్ళడం ; అందుకే అంటారు సంసారం....


ఋతుక్రమం ఆలస్యమైతే?

పరిహారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన 'దేవిపిల్సు' వాడండి

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




FULL COURSE 28 TABLETS Rs. 11/-
HALF COURSE 14 TABLETS Rs. 6.50

ప్రతిచోటదొరుకును

SEENU & Co., MADRAS-21

CITY PHARMA DISTRIBUTORS BHAVANNARAYANA St. VZA 1



## అపూర్వమైన పాప్యులారిటీ పోటీ

సహాయమునకు 70 (ట్రాన్సిస్టరు ప్రచారమునకు అమ్మకమునకు మాత్రమే మొత్తముగల నమూనా పోటీ జరుపబడుతున్నది.) మొదటిబహుమతి (ఒకటి) ఒక వేయి నగదు ద్వితీయ బహుమతి (ఒకటి) అయిదు వందలు నగదు: మూడవ బహుమతి (200) లేక ఆపైన యాషికా/టోయో హై-ఫి 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ఎసి/బ్యాటరీ ట్రాన్సిస్టరు ధర రు. 270/-. పూర్తిగా జాగ్రతగా చదివి గెడెన్సు కొరకు ఈకాపీ ఉంచుకోండి.

| | | | |
|---|---|---|---|
| 16 | 21 | 14 | 19 |
| 25 | 10 | 23 | 12 |
| 18 | 17 | 20 | 15 |
| 11 | 22 | 13 | 24 |

నిబంధనలు: 1. 11(పదకొండు)నుంచి 26 (ఇరువదిఆరు)వరకుగల అంకెలువాడి ఏవైపు కూడినా మొత్తం 74 డెబ్బయి నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారివాడి ఖాళీ కాగితంపై వేసి పంపాలి. 2. మాసీల్డు సొల్యూషన్‌తో సమానముగావున్న సొల్యూషన్‌కు మొదటి బహుమతి రెండవ బహుమతి పై మూడు అడ్డ గడులు కరక్టు అయినచో 3. మూడవ బహుమతికి మా సొల్యూషన్‌తో ఎక్కడైనా ఏ అంకె అయినా సరిపోవాలి. 4. ఒక ఎంట్రిదారు ఒక ఎంట్రీ మాత్రమేపంపాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారు వస్తువుకుగాను, పోస్టేజీ, ప్యాకింగ్ మరియు సెట్ యొక్క సగం ధర చెల్లించాలి 6. ఈపోటీకి ఎంట్రీ ఫీజు లేదు. మా సీల్డు సొల్యూషన్‌లో సమానమైన ఎంట్రీలకు మాత్రమే మొదటి మరియు రెండవ బహుమతులు ప్రకటించబడును. అట్లు లేనిచో మొదటి రెండవ బహుమతులు ఇవ్వబడవు. 7. మూడవ బహుమతి విజేతలకు నగదు బహుమతిలేదు. 8. ఇది సాధారణ పోటీమాత్రమే. తప్పనిసరికాదు. 9. స్టేషనరీ మరియు ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. 10. ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది. 11. అన్ని వివాదములు అలీఘర్ సివిల్ కోర్టులో పరిష్కరించబడును.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 24-7-76 ఫలితం తేదీ : 26-7-76

ATLAS ENTERPRISES (AJS 74) P. B. 95, Aligarh.


"అమ్మా!"

"అమ్మా! అమ్మా!"

"అమ్మా?"

తనను ఎవరో బలవంతంగా కుదిపే సరికి ఆమె కళ్ళు విప్పింది.

గది బైటకు వచ్చింది. తను పూజలో వుండగా ఇన్నూ మిన్నూ చుట్టపెడుతూ ఎక్కడినుంచి వచ్చేయో ఈ చీకటి మేఘాలు.

అక్కడో పాకా, యిక్కడో పందిరీ కాకుండా కోటలు, కట్టలూ, గుళ్ళూ, గోపురాలూ కదిపి కుదిపీ విసిరెయ్యడానికే వచ్చినట్టున్న ఈగాలి ఎక్కడినుంచి వచ్చిందో?

పట్టపగలే ఎక్కడనుంచి చుట్ట పెట్టేసిందో ఈ గరళపు చీకటి,

"నీది పూజా? నిద్రా?" కుక్కిమంచంలో దగ్గలేని రఘు వంకర పెదిమల లోనే విరిగిపోయేయి ఆ మాటలు. అతను మేష్టరు పనిచేశేక ఎందుకు రిటైరయ్యేడో ఎందుకు చచ్చిపోలేదో అని పీక పట్టుకొని అడుగుతాడేమోనన్న భయంకొద్దీ భగవంతుడు అతనికి కనిపించడం మానేశాడు.

ఇంజనీరు అవుదామని ఆశపడి, అదృష్టంకొద్దీ యింజనీరు మేస్త్రీ అయిన

**పట్టి మాటలు కట్టిపెట్టి**

**గట్టి పనులు తలపెట్టండి**

రామూకి భోజనం తీసికెళ్ళడానికి వచ్చిన కేరియర్ల పిల్ల అలాగే నిలబడిపోయింది.

Playback singer అవుదామనుకుని సినిమాలు చూసే అదృష్టానికి అయినా నోచుకోకపోయినా, తనకికపెళ్ళి చేయలేరన్న జ్ఞానం సంపాదించుకున్న కమల మధ్యాహ్నం భోజనానికి వచ్చిన పక్కింటి మిల్లు డ్రైవరుకి మరోటీ మరోటీ ముద్దులు యిచ్చి పరిగెత్తుకు వస్తోంది.

తనని మళ్ళీ పోలీసు స్టేషనుకి రమ్మని కబురు పెట్టేరని తన తల్లికి ఎలా తెలియకుండా వుంచడమా అని ఆలోచిస్తున్న మణి ఆమెను చూసి చేతిలోవున్న బీడి పారేశాడు.

"అయ్యో వర్షమే కమలా" అంటూ ఆరేసిన తన రెండో చీరవేపు పరిగెత్తింది విశాలాక్షి. ★